TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 18 | సోమవారం,మే11,2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు
# శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

- ప్రధాని మోదీ చేతుల మీదుగా తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
- జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- భారత్ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' వేగంతో దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ
- ఈ ప్రాజెక్టులతో కనెక్టివిటీ మెరుగుపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హామీ



**హైదరాబాద్,మే10,**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా తెలంగాణలో సుమారు రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

**ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం**
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "నేటి భారత్ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' మీద నడుస్తోంది. అదే సమయంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కూడా వేగంగా నిర్మిస్తోంది. ఈ రోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి, తెలంగాణ కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తాయి" అని మోదీ అన్నారు."ఒకప్పుడు ప్రపంచంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పుడు, మన టెక్స్‌టైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు వరంగల్‌లోని పీఎం మిత్ర పార్క్ దేశంలో టెక్స్‌టైల్ విప్లవాన్ని వేగవంతం చేస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు."గత 12 ఏళ్లుగా ఆధునిక కనెక్టివిటీకి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు... ఇలా ప్రతి రవాణా మార్గంపై అపూర్వమైన పెట్టుబడులు పెడుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపు అయింది.



# తమిళనాట నవశకం

- నేను దైవాంశ సంభూతుడిని కాను సామాన్యమైన మనిషిని.. మీ సోదరుడిని
- ఎన్నో కష్టాలను అధిగమించి ఈ స్థాయికి వచ్చా
- ప్రజల ఆకాంక్షలు తెలుసు.. కానీ, రాత్రికి రాత్రి అద్భుతాలు చేయలేను
- గత డీఎంకే ప్రభుత్వం 10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చింది

**చెన్నై, మే10**
తమిళనాడులో నవశకం ఆరంభమైంది. లౌకిక, సామాజిక న్యాయ శ కం మొదలైంది. రాష్ట్రంలో ఇప్పుడు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నూతన ముఖ్యమంత్రినైన నేను మీ వాడిని. మీ సోదరుడిని. మీ కుమారుడిని. నేనేమీ దైవాంశ సంభూతుడిని కాను. మీలా నాది కూడా సా ధారణ జీవితమే. ఎనిమిది కోట్ల మంది నా వెంటే ఉన్నారు. ఆ ధైర్యంతో నేను అసాధ్యాన్నైనా సుసాధ్యం చేయగలను. ఎన్నో కష్టాల ను అధిగమించి ఈ స్థాయికి వచ్చా.నేనొక సినీ దర్శకుడి కుమారుడిని. మీ ఆకాంక్షలు నాకు తెలుసు. కానీ.. నాకు కొంత సమయమివ్వండి. రాత్రికి రాత్రి అద్భుతాలు సృష్టించలేను. గత డీఎంకే ప్రభుత్వం ఖజానా మొ త్తాన్ని ఖాళీ చేసి వెళ్లింది. సుమారు రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మిగిల్చింది. భరించలేనంత ఆర్థిక భారాన్ని మోపింది. అవసరమైతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత ప త్రం విడుదల అంశాన్నీ పరిశీలిస్తాం. మా ప్రభుత్వం సాధ్యమయ్యేదే చెబుతుంది.. చెప్పిందే చేస్తుంది' అంటూ టీవీకే అధినేత, తమిళనాడు నూతన సీఎం విజయ్ భావోద్వేగ పూరిత ప్రసంగం చేశారు.

## పాకిస్థాన్‌లో
# పెళ్లిళ్ల కష్టాలు

- మధ్యప్రాచ్య సంక్షోభంతో పాక్ వెడ్డింగ్ పరిశ్రమకు కష్టాలు
- పెరిగిన ఇంధన ధరలు, ద్రవ్యోల్బణంతో పెళ్లిళ్ల ఖర్చులు పైపైకి

**ఇంటర్నెట్ డెస్క్,మే10**
పెళ్లిళ్లంటే అంగరంగ వైభవంగా జరుపుకునే పాకిస్థాన్‌లో ప్రస్తుతం ఆ వేడుకల కళ తప్పింది. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభం, దేశంలో రికార్డు స్థాయికి చేరిన ద్రవ్యోల్బణం, ప్రభుత్వం విధించిన కఠిన నిబంధనలు ఆ దేశ వెడ్డింగ్ పరిశ్రమను తీవ్రంగా



దెబ్బతీస్తున్నాయి. దీంతో ఒకప్పుడు ఘనంగా జరిగే వివాహాలు ఇప్పుడు నిరాడంబరంగా, తక్కువ బడ్జెట్‌లో ముగుస్తున్నాయి.

## తెలంగాణలో యథావిధిగా
# ఇంటర్మీడియట్ అడ్మిషన్స్

- ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రవేశాలను యథావిధిగా కొనసాగించాలి
- విద్యార్థుల విద్యా ప్రయోజనాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు, ప్రవేశాల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలి

**హైదరాబాద్,మే10**
ఇంటర్మీడియట్ వ్యవస్థను పాఠశాల విద్యలో విలీనం చేయడంలో ప్రవేశాలకు పరిమిత సమయం ఉండటం, అనేక సాంకేతిక సవాళ్లు ఎదురవుతున్నాయని పేర్కొంటూ, ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రవేశాలను యథావిధిగా కొనసాగించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రయోజనాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు, ప్రవేశాల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని



ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇంటర్మీడియట్ ప్రవేశాలను నిలిపివేశారంటూ ఇటీవల వచ్చిన వార్తల నేపథ్యంలో, విద్యార్థులు, తల్లిదండ్రులలో ఆందోళనల పెరుగుతుంది.

## నన్ను రాజకీయంగా ఎదుర్కోలేకే
# తప్పుడు ప్రచారం

- నాపై కుట్ర జరుగుతోందంటూ బండి సంజయ్ భావోద్వేగం
- కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడంపై స్పందన
- రాజకీయంగా ఎదుర్కోలేకే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

**హైదరాబాద్,మే10,**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సభా వేదికపై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనపై కొందరు కుట్రలు పన్నుతున్నారని, రాజకీయంగా ఎదుర్కోలేకే తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు.వివరాల్లోకి వెళ్తే, బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోక్సో చట్టం కింద కేసు



నమోదైంది. 17 ఏళ్ల బాలికను వేధించారంటూ ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## రాగల 48 గంటల్లో బంగాళాఖాతంలో
# అల్పపీడనం

- ఏపీ తీరంపై వాతావరణ మార్పులు... రెండు రోజుల్లో అల్పపీడనం
- నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడే అవకా

**ఇంటర్నెట్ డెస్క్,మే10**
బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. రాబోయే 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అమరావతి వాతావరణ విభాగం అధికారులు తెలిపారు. మన్నార్ గల్ఫ్, దానిని ఆనుకుని



ఉన్న శ్రీలంక పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతోనే ఈ అల్పపీడనం ఏర్పడనుందని పేర్కొన్నారు.

# తిరుమలలో హెవీ రష్

- శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండిపోయిన వైనం
- శనివారం శ్రీవారిని దర్శించుకున్న 81,512 మంది భక్తులు

**తిరుమల,మే10,**
తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీ అధికంగా కొనసాగుతోంది. ఆదివారం కావడంతో శ్రీవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు చేరుకున్నారు. దీంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. భక్తుల క్యూలైన్లు కాంప్లెక్స్ వెలుపల కృష్ణతేజ అతిథి గృహం వరకు విస్తరించాయి.ప్రస్తుతం శ్రీవారి



సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు.

## తెలంగాణ అభివృద్ధికి
# ప్రధాని సహకరించాలి

**మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు... ఆ పెద్ద మనసుతో సహకరించండి: మోదీకి రేవంత్ విజ్ఞప్తి**

**హైదరాబాద్,మే10,**
తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని



ముందుంచారు.కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు

# దళితుల దిక్సూచి రేవంత్:పున్న కైలాష్ నేత





**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం,మే 10:**
దళితుల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి పనిచేస్తున్నారని, ఆయన దళితుల ఆత్మీయ బంధువుగా చరిత్రలో నిలుస్తారని నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత అన్నారు.ఆదివారం నల్గొండ పట్టణంలోని యాదవ సంఘ భవనంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ సంస్థాగత నిర్మాణ ఇంచార్జి మందుల సూర్యకిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఐదు పదవులు దళితులకు దక్కాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా అణగారిన వర్గాలకు న్యాయం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని పేర్కొన్నారు. గతంలో దళితులను వంచించిన బీఆర్ఎస్‌ను ప్రజలు ఇక నమ్మబోరని, 2029 ఎన్నికల్లో కూడా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మందుల సూర్యకిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు దళితులే ప్రధాన బలమని అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. త్వరలో జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ఎస్సీ సెల్ నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, బీసీ సెల్ చైర్మన్ పల్లి పరమేష్, వేముల గోపి, కుర్పటి గణేష్, పేరిక అంజయ్య, పుల్లెంల సందీప్, చింతపల్లి బాలకృష్ణ, సంజయ్, వినోద్, చిరుమర్తి ఉపేందర్, పెరిక హరిప్రసాద్, పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.వెరీ స్టైల్ లో ఇవ్వండి హెడ్లైన్

# లేబర్ కోడ్‌ల రద్దుకు ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆందోళన






**నల్గొండ టౌన్,అన్వేషనేత్రం,మే 10:**
కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ (స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నల్లగొండలో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ కార్యాలయం నుంచి క్లాక్‌టవర్ చౌరస్తా వరకు జరిగిన ర్యాలీలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కార్మికులు పాల్గొన్నారు.నోయిడాలో అక్రమంగా అరెస్టు చేసిన కార్మికులను విడుదల చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, విద్యుత్ బస్సులను ఆర్టీసీలకే కేటాయించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరారెడ్డి మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను అమలు చేయడం కార్మిక హక్కులకు విరుద్ధమన్నారు. కార్మికులపై నిర్బంధాలు ఆపాలని డిమాండ్ చేశారు.ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. విలీనం అనంతర సమస్యలు, ఉద్యోగ భద్రత, పే స్కేలు, సర్వీస్ కండిషన్లపై ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు.సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించి, కార్మికులకు అవగాహన కల్పించే బుక్లెట్లు పంపిణీ చేయాలని, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్లు, మహిళా ఉద్యోగులతో రాష్ట్రస్థాయి సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు.కార్యక్రమంలో జి.లింగమూర్తి, పి.రవీందర్‌రెడ్డి, కె.ఎస్.రెడ్డి, గీత, ఎస్.కృష్ణ, బత్తుల సుధాకర్, శ్రీనివాస్, నర్సింహా, రసూల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత స్నేహాలకు కొత్త వెలుగు..
# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 10:**
డీవీకే రోడ్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ మే 10, 2026న ఆత్మీయత, అనుబంధాలు, మధుర జ్ఞాపకాలతో కళకళలాడింది. 2011-2012 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘన విజయాన్ని సాధించింది. ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాలతో మునిగిపోయారు.ఈ కార్యక్రమానికి పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయులు దాగే సార్, యూసుఫ్ సార్, జయసింహారెడ్డి సార్, మూర్తి సార్, రత్నమాల టీచర్, పార్వతీ టీచర్ ప్రత్యేక అతిథులుగా హాజరై విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, పాఠశాల రోజుల విశేషాలను గుర్తుచేసుకుంటూ వారు పంచుకున్న జ్ఞాపకాలు అందరినీ భావోద్వేగానికి గురి చేశాయి. ఉపాధ్యాయుల బోధనతోనే తాము జీవితంలో మంచి స్థాయికి చేరుకున్నామని పూర్వ విద్యార్థులు కృతజ్ఞతాభావంతో పేర్కొన్నారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఒక్కొక్కరు తమ పాఠశాల రోజుల అనుభవాలను పంచుకుంటూ, తరగతి గదుల్లో జరిగిన సరదా సంఘటనలను గుర్తుచేసి నవ్వులు పూయించారు. కొందరు తమ ఉద్యోగ, వ్యాపార రంగాల్లో సాధించిన విజయాలను వివరిస్తూ, ఆ విజయాలకు పాఠశాలే పునాది అని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అవసరమని భావించిన వారు భవిష్యత్తులో విద్యార్థులకు విద్యాసహాయం, క్రీడా సామగ్రి, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాల్లో తోడ్పాటు అందించాలని నిర్ణయించారు. పేద విద్యార్థుల కోసం ప్రత్యేక సహాయ నిధిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన కూడా సమావేశంలో చర్చకు వచ్చింది.కార్యక్రమం మొత్తం ఆత్మీయ వాతావరణంలో కొనసాగి అందరినీ ఆకట్టుకుంది. చాలా కాలం తర్వాత కలుసుకున్న స్నేహితులు పరస్పరం ఆలింగనం చేసుకుంటూ పాత జ్ఞాపకాలను పంచుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చివరగా సమూహ ఫోటోలు తీసుకుంటూ, ఇలాంటి సమావేశాలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాల పట్ల ఉన్న అనుబంధాన్ని మరింత బలపరిచిన సందర్భంగా నిలిచింది.

**మా నమ్మకం - ప్రజల సంక్షేమం!**
**మా లక్ష్యం - తెలంగాణా అభివృద్ధి:**
**చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి**
ముఖ్యమంత్రి గారి గర్జన – కొడంగల్ సభ ముఖ్యాంశాలు:
– ప్రజా ప్రభుత్వం: పేదల సంక్షేమం, తెలంగాణ సమగ్ర అభివృద్దే మన ప్రజా ప్రభుత్వ ఏకైక లక్ష్యం.
– అందరి సహకారం: రాష్ట్ర ప్రజలందరి సహకారంతో అభివృద్ధి పథంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలబెడుతున్నాం.
– ప్రాధాన్యతా రంగాలు: తాగునీరు, సాగునీరు, విద్య మరియు వైద్యానికి పెద్దపీట వేస్తూ ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం.
– అలుపెరుగని శ్రమ: రాష్ట్రం కోసం, ప్రజల భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలకు పైగా శ్రమిస్తున్నాం.
– ఆదర్శ కొడంగల్: నా కన్నతల్లి లాంటి కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను.
మాట ఇచ్చాం.. మడమ తిప్పకుండా అమలు చేస్తున్నాం!
**మీ**
**చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి**
**TPCC ఉపాధ్యక్షురాలు - మహిళా విభాగం**




# ఘనంగా పుట్టినరోజు వేడుకలు




**అన్వేషణనేత్రం,నకిరేకల్ మే 10:**
నకిరేకల్ నియోజకవర్గం కేతపల్లి మండలం చెర్కుపల్లి గ్రామానికి చెందిన కుంచం రాంబాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసిన..ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**అన్వేషణనేత్రం పాలకుర్తి మే 10:**
పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండల కేంద్రంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో సౌజన్య-ప్రవీణ్ గౌడ్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి.అనంతరం బసరత్ గార్డెన్స్‌లో వైష్ణవి-రవి వివాహ వేడుకలో పాల్గొన్నారు. అలాగే మాంగల్య గార్డెన్స్‌లో మధు-శిరీష వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.దేవరుప్పుల మండలం పడమటి తండాలో ప్రవీణ్-మహేశ్వరి రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ధర్మాపురం లక్ష్మణ్ తండాలో సంగీత-ధర్మరాజ్ వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు..

# లక్ష్మీ మృతదేవానికి నివాళులు



**ఎమ్మెల్యే వేముల వీరేశం**

**అన్వేషనేత్రం,నకిరేకల్ మే 10:**
నకిరేకల్ పట్టణానికి చెందిన ఝాన్సీ విద్య సంస్థల అధినేత కందాల పాపిరెడ్డి సతీమణి కందాల లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంతిమ యాత్రలో పాల్గొన్న..ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం.

# ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దళిత




**అన్వేషనేత్రం,ఖమ్మం మే 10:**
తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ గౌరవ శ్రీ జోసఫ్ విజయ్ చంద్ర శేఖర్ గారికి ఈరోజు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దళిత మా అన్నగారికి ఉద్యమ నమస్కారాలు అన్ని కులాలను కలుపుకొని ప్రతి కుటుంబాలకు అండగా ఉండాలని ముందుగా లేని కుటుంబాలను గుర్తించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లింల సబ్ ప్లాన్ నిధులు వెంటనే అక్కడ మంజూరు చేయాలి ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా పనిచేయాలని ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరుకుంటూ అన్నగారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. మీ లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత.







ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ, చెన్నైలో తమిళనాడు ముఖ్యమంత్రిగా శ్రీ టీవీకే విజయ్ హెచ్క్యూ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.




1974 లో విజయ్ పుట్టినప్పుడు, తినడానికి తిండి కూడా లేని పరిస్థితి. నా కల నెరవేరింది. చాలా గర్వంగా ఉంది - సీఎం విజయ్ తండ్రి చంద్రశేఖర్

## తమిళ రాజకీయాల్లో తెలుగు వ్యక్తి.. విజయ్ వెనుక ఉన్న విష్ణురెడ్డి ఎవరు?

తమిళనాడు రాజకీయాల్లో ప్రస్తుతం ఒక తెలుగు వ్యక్తి పేరు బలంగా వినిపిస్తోంది. తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ముఖ్యమంత్రి విజయ్‌కు అత్యంత సన్నిహితుడిగా, కీలక వ్యూహకర్తగా ఉన్న ఆ వ్యక్తి పేరు విష్ణురెడ్డి. ఇటీవల ప్రభుత్వ ఏర్పాటు విషయమై విజయ్ గవర్నర్‌ను కలిసినప్పటి ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈయన గురించి తీవ్ర చర్చ జరుగుతోంది. ఆ ఫొటోలో విజయ్ పక్కనే ఉన్న విష్ణురెడ్డి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి స్వయానా బావమరిది కావడం విశేషం.విష్ణురెడ్డి పూర్తి పేరు ఎర్రదొడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి. ఆయన స్వస్థలం అన్నమయ్య జిల్లా కలికిరి మండలం ఎర్రదొడ్డిపల్లె. గత పదిహేనేళ్లుగా చెన్నైలో నివాసం ఉంటూ గ్రానైట్ వ్యాపారం చేస్తున్నారు. ఆయన తండ్రి రామనారాయణరెడ్డి గతంలో కలికిరి మండలంలో సర్పంచ్‌గా, వైస్ ఎంపీపీగా ప్రజాప్రతినిధిగా సేవలు అందించారు. విష్ణురెడ్డి తల్లి, కలికిరి మాజీ ఎంపీపీ నల్లారి ఆనంద రెడ్డికి సోదరి. ఈ బంధుత్వం రీత్యా ఆయన కిరణ్ కుమార్‌రెడ్డి, కిశోర్ కుమార్‌రెడ్డి కుటుంబానికి అత్యంత సమీప బంధువు అవుతారు.కొన్నేళ్లుగా విజయ్‌తో విష్ణురెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, ఆయన స్థాపించిన టీవీకే పార్టీలో కీలక వ్యూహకర్తగా, ఆర్థిక వ్యవహారాల్లో సహాయకుడిగా వ్యవహరిస్తున్నారని తమిళ మీడియాలో కథనాలు వస్తున్నాయి. విజయ్ సినిమాల పర్యవేక్షణలో కూడా ఆయన పాత్ర ఉందని చెబుతున్నారు.

# విజయ్ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం సామాజిక వర్గానికి దక్కిన గొప్ప విజయం

### అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన యం.అరుణ్ కుమార్

**అన్వేషనేత్రం, మే 10:**

డా. బి.ఆర్. అంబేద్కర్, పెరియార్, కామరాజ్ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకున్న తలపతి విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం సామాజిక న్యాయానికి దక్కిన గొప్ప విజయం అని యం.అరుణ్ కుమార్ అన్నారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతూ, బలహీన వర్గాల గొంతుకగా నిలిచిన నిజమైన మానవ హక్కుల యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ – దావనపల్లి కమలాకర్ (వ్యవస్థాపక అధ్యక్షులు, యూనివర్సల్ అండ్ హ్యూమన్ రైట్స్ (విశ్వవ్యాప్త మరియు మానవ హక్కుల విభాగం) ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 265వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా శ్రీ. దావనపల్లి కమలాకర్ (వ్యవస్థాపక అధ్యక్షులు, యూనివర్సల్ అండ్ హ్యూమన్ రైట్స్ (విశ్వవ్యాప్త మరియు మానవ హక్కుల విభాగం)), శ్రీమతి. మద్దూరి లక్ష్మి సుమతి (తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు), శ్రీమతి. బాధిని మీన (మేడ్చల్ జిల్లా అధ్యక్షురాల), శ్రీ. జీలుగు రాజ్ కుమార్ (ఘటకేసర్ మండల అధ్యక్షుడు) విచ్చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, దావనపల్లి కమలాకర్ గారు మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబెద్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం. అన్యాయం, అసమానత, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి, ప్రతి మనిషికి సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న మానవ హక్కుల చాంపియన్. సమాజంలో న్యాయం, సమానత్వం, గౌరవం నెలకొల్పేందుకు అంకితభావంతో సేవ చేస్తున్న ఆదర్శ నాయకుడు. ప్రజాస్వామియంలో ప్రపంచంలోనే అగ్రదేశంగా నిలబెట్టిన ఘనత కూడా ఆయనదే. భారత దేశంలో ఆర్థిక వ్యవస్థ ఆయన రూపోందించిన థీసిస్ “రూపాయి సమస్య మరియు దాని మూలం” లో నుండి వచ్చిందే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ప్రప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మే 6వ తారీఖున ఛత్రపతి సాహు మహారాజ్ 104 వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు ఆయన చిత్రపటానికి మహేందర్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి సాహు మహారాజ్ గారి జీవిత చరిత్రని తెలుసుకోవటం జరిగింది. సాహూ మహారాజ్ జూన్ 26 వ తేదీన 1874 న ఘాట్గే కుటుంబంలో జన్మించాడు. సాహూ మహారాజ్ అసలు పేరు యశ్వంత్ రావు ఘాట్గే. సాహూ తల్లిదండ్రులు రాధాబాయి-జయసింగ్ ఆబాసాహెబ్ ఘాట్గేలు. సాహూ తండ్రి జయసింగ్ ఆబాసాహెబ్ ఘాట్గే కాగల్ సంస్థానానికి అధిపతి. సాహూ తల్లి రాధాబాయి ముధోల్ మహారాజ్ తనయ. 1894 నుండి 1922 వరకు ఛత్రపతి సాహూ కొల్హాపూర్ సింహాసనాన్ని 28 సంవత్సరాలు పరిపాలించారు. అతను విద్యావంతులైన విద్యార్థులకు తగిన ఉపాధిని కూడా కల్పించాడు, చరిత్రలో మొట్టమొదటి ధృవీకృత చర్య (బలహీన వర్గాలకు 50% రిజర్వేషన్) కార్యక్రమాలను సృష్టించాడు, ఉపాధి కల్పించడానికి 1906 లో సాహూ ఛత్రపతి వీవింగ్ మరియు స్పిన్నింగ్ మిల్లును ప్రారంభించాడు, వివిధ జాతులు మరియు మతాల కోసం అతను హాస్టళ్లను స్థాపించాడు, వెనుకబడిన కులాల నుండి పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం షాహు అనేక స్కాలర్షిప్లను ప్రవేశపెట్టాడు, తన రాష్ట్రంలో అందరికీ తప్పనిసరి ఉచిత ప్రాథమిక విద్యను ప్రారంభించాడు, జ్యోతిబా ఫులే రచనల ద్వారా షాహు ప్రభావితమయ్యాడు మరియు ఫులే చేత ఏర్పడిన సత్య షోధక్ సమాజ్ ను దీర్ఘకాలంగా పోషించాడు, అంటరాని కులాల కోసం ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ల వ్యవస్థను ప్రవేశపెట్టాడు (బహుశా మొదటిది) అందుకే అతని భారతదేశ రిజర్వేషన్ల పితామహుడు కీర్తించారు, అతను కులాంతర వివాహం చట్టబద్ధం చేశాడు మరియు మహిళలకు విద్యను అందించడానికి పాఠశాలలను స్థాపించాడు, మహిళల విద్య అనే అంశంపై కూడా గట్టిగా మాట్లాడాడు,1917 లో వితంతు పునర్వివాహాన్ని చట్టబద్ధం చేశాడు మరియు బాల్యవివాహాలను ఆపే ప్రయత్నాలు చేశాడు, వ్యాయామశాలలు మరియు కుస్తీ పిచ్లను ఏర్పాటు చేశాడు, యువతలో ఆరోగ్య స్పృహ యొక్క ప్రాముఖ్యతను ఎత్తి చూపాడు. యువకుడైన అంబేద్కర్ యొక్క గొప్ప తెలివితేటలు మరియు అంటరానితనం గురించి అతని విప్లవాత్మక ఆలోచనలతో మహారాజు బాగా ఆకట్టుకున్నాడు. 1920 మార్చి 21--22 మధ్య కాలంలో అంటరానివారి శ్రేయస్సు కోసం వారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు మరియు సమాజంలోని వేరుచేయబడిన విభాగాల మెరుగుదల కోసం పనిచేసే నాయకుడు అంబేద్కర్ అని షాహు అంబేద్కర్ను చైర్మన్గా చేశారు. అతను అంబేద్కర్కు 2,500 రూపాయలు, 1921 జనవరి 31 న తన వార్తాపత్రిక ‘మూక్నాయక్’ ను ప్రారంభించినప్పుడు సహకారం అందించారు. సాహూ మహారాజ్ 1922 మే 6 న ముంబైలో నిర్యాణం చెందారు అని వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్.ఈ రోజు సూక్తి చెప్పారు మీసాల రాజేష్ కుమార్: మనస్సును పెంపొందించుకోవడం మానవ ఉనికి యొక్క అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ గారి మాటలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో మేకల దాస్ (అద్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్ మున్సిపాలిటీ), కట్కూరి నర్సింగ్ రావు, కె సత్యం, కడుపోల్ల బిక్షపతి, నాగులపల్లి శ్రీనివాస్, మీసాల రాజేష్ కుమార్, బాలనగరం సురేష్ గౌడ్, సి ఆనంద్, ఇ విష్ణు, జె అఖిల్, డి శివ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






# బీసీల డిమాండ్ల ను ప్రశ్నిస్తే అరెస్టులా..

**అన్వేషనేత్రం,మే 10:**

అరెస్టులతో భయపడే ప్రసక్తి లేదు బేరి రామచంద్ర యాదవ్ బిసి డిమాండ్లు, జన గణనలో కులగనన చేయాలని, బీసీ రక్షణ చట్టాలను అమలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బహిరంగ లేఖ రాస్తే అక్రమంగా అరెస్టులు చేయడం సమంజసం కాదని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. బిసి డిమాండ్లను ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించడంపై బేరి రామచంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీకి బహిరంగ లేఖ రాయడంలో తప్పేముందని ప్రశ్నించారు. మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి తెలంగాణ పర్యటనకు వస్తున్న నరేంద్ర మోడీకి 10 డిమాండ్లతో బహిరంగ లేఖ రాయడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ పరిష్కారం చూపాల్సిన ప్రధాన డిమాండ్స్ ఇవే..1.చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి.2. తెలంగాణలో 42% రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలి 3. జనగణనలో కులగణనను చేర్చి లెక్కించాలి.4. బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.5. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.6. బీసీ రక్షణ చట్టం చేయాలి.7. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పునఃసమీక్షించాలి.8. రోహిణి కమిషన్ అమలుచేయాలి.9. ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి, క్రిమిలేయర్ రద్దుచేయాలి.10. ఉన్నత న్యాయస్థానాల్లో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలి.తమ న్యాయమైన డిమాండ్లకు పరిష్కారం చూపాలని ప్రధాని నరేంద్ర మోడీని బీరి రామచంద్ర యాదవ్ కోరారు.



ఖమ్మం జిల్లా అమ్మలందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రపంచం లోనే ఏది అమ్మ ప్రేమకు సాటి రాదు అమ్మ గొప్పతనం
అమ్మ ప్రేమ అనురాగం అమ్మ ఓపిక అమ్మ మనసు అమ్మకు
మించిన దైవము ఏది లేదు అమ్మని ప్రతి ఒక్కరూ ప్రేమించాలని
కోరుకుంటూ.

.మీ లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు
దళిత రత్న అవార్డు గ్రహీత. మాతృమూర్తికి హృదయపూర్వక ఉద్యమ
శుభాకాంక్షలు












పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖల మంత్రి




మన మొదటి గురువు,
మన మొదటి ధైర్యం,
కనిపించే దైవం కూడా “కని పెంచిన” మాతృమూర్తి తర్వాతే...!
?మన విజయాల వెనక త్యాగం...
మన ప్రతి అడుగులోనూ నిశ్శబ్దంగా నిలిచే ఆశీర్వాదం అమ్మది.
మనకంటే మనల్ని ఎక్కువగా ప్రేమించే ప్రతి మాతృమూర్తికి
హృదయపూర్వక మాతృదినోత్సవ శుభాకాంక్షలు.

మీ
నేరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్
వేముల వేరేషం







మన మొదటి గురువు,
మన మొదటి ధైర్యం,
కనిపించే దైవం కూడా “కని పెంచిన” మాతృమూర్తి తర్వాతే...!
మన విజయాల వెనక త్యాగం...
మన ప్రతి అడుగులోనూ నిశ్శబ్దంగా నిలిచే ఆశీర్వాదం అమ్మది.
మనకంటే మనల్ని ఎక్కువగా ప్రేమించే ప్రతి మాతృమూర్తికి హృదయపూర్వక మాతృదినోత్సవ శుభాకాంక్షలు.




మీ...

హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి
టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్
పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్







మన మొదటి గురువు,
మన మొదటి ధైర్యం,
కనిపించే దైవం కూడా “కని పెంచిన” మాతృమూర్తి తర్వాతే...!
మన విజయాల వెనక త్యాగం...
మన ప్రతి అడుగులోనూ నిశ్శబ్దంగా నిలిచే ఆశీర్వాదం అమ్మది.
మనకంటే మనల్ని ఎక్కువగా ప్రేమించే ప్రతి మాతృమూర్తికి
హృదయపూర్వక మాతృదినోత్సవ శుభాకాంక్షలు.

మీ
వెన్నమళ్ళ రమేష్ నేత
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి



టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన

జోగు కృష్ణ
జై ఝాన్సమ్మ??
..మీ..
జోగు కృష్ణ”




ఎండీ ఇంతియాజ్ మాజీ కవున్సలర్ నల్గొండ కాంగ్రెస్ నల్లగొండ జిల్లా నాయకుడు